మామ్మ నడిపిన విప్లవం

పోతుకూచి సాంబశివరావు

పెళ్ళి పందిరి వినూత్నమైన శోభతో ప్రకాశిస్తోంది. జరీచీరల తళుకుల ముత్తైదువులు, సిల్కుగౌనుల చిన్న అమ్మాయిలు, వాయిలు పమిటల కన్యలు, జలతారు కండువాల పెద్దలు, సిల్కు లాల్చీల యువకులు, పందిరిలో కిటకిటలాడుతున్నారు. పెండ్లి కొడుకు, పెళ్లికూతురు మెళ్లో, జీవితం అంకితం చేస్తున్నట్లు, మూడుముళ్లు వేస్తున్నాడు. బ్యాండువాడు చేసుకున్న కంట్రాక్టు ప్రకారం అనంతమైన శబ్దంతో పెళ్లి పందిరిని దద్దరిల్ల జేస్తున్నాడు.

అందరి దృష్టి ఆ క్రొత్తదంపతుల మీద వాలింది. కల్యాణమయినవారందరికీ పూర్వస్మృతులు కలలుగా ఎదురుగా కనిపిస్తున్నాయి. కన్యలు కాబోయే భర్తలను, బ్రహ్మచారులు కాబోయే భార్యలను ఊహించుకుంటున్నారు.

నిలుచుని చోద్యంగా దంపతులను చూస్తున్న ముత్తైదువుల గుంపులోంచి శేషమ్మ తడిబట్టతో త్రోసుకుంటూ ముందుకువచ్చింది. ముత్తైదువులలో కలకలం బయలుదేరింది.

"శేషమ్మత్తా! తడిబట్టతో యిక్కడ మధ్యన నుంచుంటే ఏం బాగుంటుందే! పెళ్ళి అయిపోయిందిగా! యింక చూసేదేముంది!" పెత్తనం వహించే ఒక పెద్ద ముత్తైదువ శేషమ్మను మందలించింది.

ముత్తైదువ మాటలు ములుకుల్లా గుచ్చుకున్నాయి శేషమ్మకు. అందరూ పెళ్లి పందిరిలో ఏం చూస్తున్నారో! ఎక్కడ శుభం జరిగినా తాను కనిపించడానికి వీలులేదనే శాసనం ఎంతకాలం ఓర్వడం! తనుమాత్రం అందరిలాగా మనిషి కాదూ!

గాడిపొయ్యి వద్ద తెల్లవారి నప్పటినుంచి పెళ్లికి వచ్చిన బంధుబలగం భోజనాలకై గరిటె తిప్పుతున్న శేషమ్మకు ఒక్క నిమిషం ఊపిరి ఆడే తీరిక లేకపోయింది. అయినా తీరిక చేసుకుని పెళ్లిని కళ్లతో చూడాలనుకుంటే, ముత్తయిదువులకు అభ్యంతరం!

తనకూ ఒకసారి ఈవిధంగానే పెండ్లి జరిగింది. కాని విధి కుపమై, ఏడాది కాపురం పూర్తిగాక ముందే భర్త గతించాడు. అపురూపమైన యౌవనం అంతరించిపోయింది. అందమైన శరీరం వికృతమై పోయింది.

శేషమ్మ ఒక్క నిట్టూర్పు విడిచింది. వడలిపోయి, వాడిపోయి, శుష్కించిన వదనం చెమట బిందువులతో నిండింది. గాడిపొయ్యి వేడి — వేసవి ఎండ — పెళ్లి ప్రయత్నాలలో ఎడతెరిపి లేకుండా పదిహేను రోజులనుంచి చాకిరీ — శేషమ్మ శరీరాన్ని హూనం చేసింది. పెళ్లి చూసి తాత్కాలికమైన ఆనందం పొందడానికి కూడా సంఘం దృష్టిలో ఆమె అర్హురాలు కాదు.

శేషమ్మ జీవితంలో ఏభయి అయిదు సంవత్సరాలు గతించాయి. భర్త చనిపోయేక వైధవ్యం ఆరోపించబడినాక, ఆమె జీవితం అంతా బంధుబలగం సేవలో దొర్లిపోతోంది. పెద్దల అధికారాలు, సృష్టించిన కట్టుబాట్లు వల్ల ఏ బంధువుల ఇంట్లో ఏ శుభం జరిగినా అక్కడ చెయ్యవలసిన చాకిరికి శేషమ్మ హాజరు కావలసి వచ్చేది. శుభకార్యాలకు వందలు వేలు ఖర్చుపెట్టే యీ పెద్దలు, వంటకు, చాకిరీకి కొదరూపాయలు అదనముగా ఎందుకు ఖర్చు పెట్టలేరో ఆమెకు అర్థమయ్యేది కాదు.

పెళ్లికి వచ్చిన పెద్దలంతా దంపతులమీద అక్షింతలు చల్లి ఆశీర్వదించారు. బ్యాండువాడు తన సందడి తగ్గించాడు. పురోహితులు ఉచ్చరించే మంత్రాలు గంభీరంగా పరీక్ష చేస్తున్న సిద్ధాంతిగారు తన హడావిడి తగ్గించుకుని, బోసినోటితో ఆనందంగా, తీరిగా, తన పెద్దరికం బుజువు చేసుకుంటూ, పెళ్ళిజనం వైపు కలయచూసారు. హఠాత్తుగా ఒక్కసారి కనుబొమలు ముడిచి చేతికర్ర ఊతతో లేచి నుంచుని ఒక్క అరుపు అరిచారు.

'నువ్వెప్పుడు వచ్చావే పందిట్లోకి! లోపలికిపో! హాయిగా యిక్కడ శుభం జరుగుతోంటే నువ్వే ప్రత్యక్షమవ్వాలా! వెళ్లు!'

సిద్ధాంతిగారి అరుపుతో శేషమ్మ భయపడుతూ అవమానంతో లోపలికి వెళ్ళిపోయింది. ఆయన అరుపు జనం అందరిలో చలనం కలిగించింది.

నా ప్రక్కనే కూర్చున్న రాజారావు ఆయన అరుపు విని కొంచెం విస్తుపోయేడు. 'ఎవరాయన!' అంటూ నా వైపు చూశాడు.

'రెండు రోజులు ఇక్కడ ఉండు. నీకే తెలుస్తుంది అంతా!' అన్నాను, నవ్వుతూ!

రాజారావు నా మాట వింతగా విని తన దృష్టి ఎదురుగా కనిపిస్తున్న డాబామీదకి పోనిచ్చాడు. లలిత మేడమీదనుంచి పెండ్లి చూస్తోంది. రాజారావు దృష్టిలో ఏదో ఆసక్తి కనిపించింది. నేను ఏమీ ఎరగనట్లు ఊరుకున్నాను.

పెండ్లి అయినాక భోజనాలకి ఆహ్వానాలు వచ్చాయి. అందరితోపాటు, నేనూ, రాజారావు, పంక్తిలో కూర్చున్నాం. రుచికరమైన అనేకవస్తువులు వడ్డన చేశారు. బొజ్జలు పెరిగిన పెద్దలు శ్రోత్రియమైన గంధాక్షతలు పూసుకుని సుష్టుగా భోంచేస్తున్నారు. శేషమ్మ ఏదో కూరవడ్డనకు తెచ్చింది.

'మామ్మా! కులాసాగా ఉన్నావా!' అన్నాను.

'వచ్చావుట్రా! పెళ్లికి వస్తావో రావో, దూరంగా ఉద్యోగంలో ఉన్నావు కూడ అనుకున్నాం అంతా!" అంది ఆమె... వెళ్ళిపోతూ "ఆనక కనిపించు ఒకసారి" అంది శేషమ్మ మామ్మ.

నిరాశ, నిస్పృహ, నిర్లిప్తత, తాండవిస్తున్న ఆ ముసలావిడ ముఖంలోకి చూడగానే రాజారావుకు చాలా జాలికలిగింది.

'ఎవర్రా ఆవిడ?' ప్రశ్నించాడు.

జీవిత పద్ధతులలో మార్పులున్నా, భావాలలో ఏకీభవించడం వల్లనే రాజారావుకు, నాకు ఎక్కువ స్నేహం ఏర్పడింది. అందుకే మా బంధువుల యింట్లో పెండ్లి అవగానే రెండురోజులు గడుపుదామని బయలుదేరి నాతో వచ్చాడు రాజారావు. శేషమ్మ మామ్మపై నాకున్న అభిప్రాయంతో అతను ఏకీభవిస్తాడని నా ఉద్దేశం. ఆమె జీవితం గురించి క్లుప్తంగా చెప్పాను.

శేషమ్మ మా అమ్మమ్మకు వదినె. క్రూరుడైన భర్తతో ఒక సంవత్సరం కాపురం చేసింది

సుగంధికా
సరస్వతీ తైలము

మెదడుకు, చల్లదనముకు, కన్ను, ముక్కు, చెవి, వ్యాధులకు, 32 సం॥ నుండి ప్రపంచమంతటా వాడుచున్నారు. ఒకసారివాడిన తెలియును. మీ పెద్దడీలర్లు అందరి వద్ద దొరుకును.

ఈష్టర్న్ మెడికల్ వర్క్సు
కాకినాడ.

డిస్ట్రిబ్యూటర్లు: సీతారాం జనరల్ స్టోర్సు (ఏజెన్సీస్,) విజయవాడ-1.

RATNAM'S 'N' OIL

సేవించిన పూర్తి సంతోష సౌఖ్యము లనుభవించగలరు.

1 సీసా రూ. 11-4-0.

ఎడ్వాన్సుతో జాబు వ్రాయండి.

డాక్టర్. రత్నం సన్స్,
మలకపేట బిల్డింగ్స్, హైదరాబాదు -2.

బొల్లి

మేహపొడ. సమస్త చర్మవ్యాధులకు అమోఘ చికిత్స

క్యాటలాగు సలహా ఉచితం

జి.వి. రెడ్డి & కో. రిజిష్టర్డ్
బాస్కరాశ్రమము
గోపాలపురం
తూర్పుగోదావరి జిల్లా

నారసింహ లేహ్యము

బంగారుతో చేరినది. మేహము విక్లాత, విస్ఫత్తువ వగైరా హరించి బలము రక్తవృద్ధి కల్గించును. 20తు. డబ్బీ రూ, 3-4-0 పోస్టేజి అ 1-1-0

పి. సి. ఏ. అండ్ కో., (ఆయుర్వేద సమాజం)
పెరిదేపి (పోస్టు) — నెల్లూరుజిల్లా.

★ మామ్మ నడిపిన విప్లవం ★

పసిహారవ నీటనే భర్త చనిపోయేడు. అప్పటికి గర్భంతో ఉంది ఆమె ఒక కొడుకు పుట్టాడు. పుత్రజననం జరిగాక ఆమె అందమైన శరీరాన్ని పెద్దలు వికృతంచేశారు శిరోముండనం చేసారు. ఆమె ఎంతో బాధపడి ఏడ్చింది తన ఆకారం చూసుకుని. ఆమె బాధ ఎవరూ అర్థంచేసుకోలేదు. ఇంటి పెద్దలు, సిద్ధాంతిగారు, ఆమెను అలా చెయ్యడం ధర్మం అని శాసించారు.

నాకు జ్ఞానంవచ్చినప్పటినుంచి చూస్తూనే వున్నాను. ఎవరో ఒకరి యింట్లో ఎప్పుడూ ఆమె చాకిరీ చేస్తూనే ఉంటుంది. ఆమెచేత చాకిరీ చేయించుకోడం బంధువులలో ఆచారమైపోయింది. మరోమాటలేకుండా మౌనంగా ఓరిమితో ఆమె యిలానే జీవితం గడుపుతోంది.

ఏదోవిధంగా కష్టపడి ఒక్క కొడుకుకు చదువు చెప్పించి, వృద్ధిలోకి తెచ్చి, పెండ్లి చేస్తే, జాజిబొమ్మలాంటి అందమైన భార్య ఆనందంలో మైమరచి, కన్నతల్లిని దూరంగా ఉంచాడు ఆ కొడుకు. ఎడారిలాంటి బ్రతుకులు గడిపే యీ మూగ వితంతువు జీవనం దుర్భరమనిపిస్తుంది మానవత్వమున్న ప్రతి మనిషికీ

"భౌతిక జీవితాల అవసరాలు విస్మరించి, ధర్మశాస్త్రాల పేరుమీద పెద్దలుచేసే శరీర హింసలు ఎప్పటికి అంతరిస్తాయో!" రాజారావు నిట్టూర్పు విడిచాడు.

భోజనాలు పూర్తయ్యాయి. హస్తప్రక్షాళనాలు పూర్తిచేసారు అతిథులంతా. తాంబూలాలు అందాయి అందరికీ.

లలిత తలవంచుకుని ప్రక్కనుంచే వెళ్ళిపోతోంది.

ఆమెను పిలిచాను. తలవంచుకునే నిలబడింది.

'భోజన మయిందా?' అడిగాను.

'ఆ' నవ్వింది.

'ఈ పెళ్ళి హడావిడిలో నీతో మాట్లాడలేక పోయాను'.

మౌనంగా ఊరుకుంది.

'నీ కింతకష్టం యింత చిన్నతనంలో కల్గుతుందనుకో లేదు'.

ఆమెవదనం విచారమైంది.

ఒకక్షణం నిశ్శబ్దం.

'మళ్ళీవచ్చి నీతో మాట్లాడుతా!'

ఆమె వెళ్ళిపోయింది.

'పద రాజారావూ' అన్నా.

రాజారావు లలితవెళ్ళే వైపు దీర్ఘంగా చూస్తున్నాడు.

'నీకేమౌతుంది ఈ అమ్మాయి' అడిగాడు రాజారావు.

'మా పిన్నమ్మకూతురు చాలా తెలివైన పిల్ల. స్కూలు ఫైనలు చదువుకుంది. రెండేళ్ళ క్రితం భర్త పోయేడు మశూచివల్ల అకస్మాత్తుగా.'

'నయం. ఈమెను కూడా వికృతంగా చెయ్యలేదు మీ బంధువులు'.

'అందుకు మా శేషమ్మమామ్మ కారణం. ఆవిడ పట్టుబట్టి శిరోముండనం ఆపించింది'.

'మళ్ళీ పెళ్ళి చెయ్యకూడదో యి ఆ అమ్మాయికి.'

'మళ్ళీ పెళ్ళి! అది మావంశాల్లో లేదు. గట్టిగా అన్నావుకనుక, సిద్ధాంతిగారు మీద పడి అరవగలడు!' అన్నాను.

రాజారావు నవ్వాడు.

తరువాత ఒక కునుకు తీసి లేచి కూర్చున్నాం రాజారావు నేను. పెళ్ళివారు ఫలహారాలు పంపించారు. అవి తిని కాఫీ త్రాగాం.

'మళ్ళీ శరీరంలో క్రొత్తశక్తి వచ్చిందోయి' అన్నాడు రాజారావు ఒళ్ళు విరుచుకుంటూ.

సిద్ధాంతిగారు గుమ్మంలోంచి వెడుతూ నన్ను చూసి ఆగారు

'రా తాతయ్యా!' అన్నాను.

'ఏరా! కులాసాగా ఉన్నావా. మీ ఆవిడకూడ వచ్చిందా కదూ!

'వచ్చింది. పిలలుకూడా వచ్చారు.'

'ఈయన ఎవరు?' రాజారావు వైపు తీవిగా చూసారు సిద్ధాంతి గారు. నిర్భయంగా, నిర్లక్ష్యంగా అతను సిగరెట్టు త్రాగడం బాగా నిరశిస్తున్నట్లు.

'అతను మా స్నేహితుడు'

'ఉద్యోగమా!'

'ఆఁ మా ఆఫీసులోనే ఒక అయిదువందలు యిస్తారు.'

పిల్లలా?'

'పెళ్ళి యింకా కాలేదు.

'అకేమండి. ముప్ఫయి ఏళ్ళొచ్చినా పెళ్ళి చేసుకో లేదు.'

"అది నా స్వంత విషయం. మీ విషయం కాదనుకుంటా" రాజారావు నిర్లక్ష్యంగా సమాధాన మిచ్చాడు.

" మంచిది! " ఏమనలేక ఒక గుటక మ్రింగారు సిద్ధాంతిగారు. ఇంతలో నా భార్యా పిల్లలు లోపలికి వచ్చారు.

"ఏమే శశీ! జ్ఞాపకం ఉన్నానే!" సిద్ధాంతిగారు బోసి నవ్వుతో నా భార్య వైపు చూశారు

"జ్ఞాపకం లేకేమండి"

"ఎంత మంది పిల్లలు"

"ముగ్గురు"

మా పెద్దమ్మాయి, అయిదేళ్ళపిల్ల గెంతుతూ నా దగ్గరకు వచ్చింది.

"నీ పేరేమిటే!" సిద్ధాంతి గారు మాఅమ్మాయిని దగ్గరికి పిలిచారు.

"లీల"

"ఏం చదువుకుంటున్నావు!"

"ఒకటవ క్లాసు"

"ఊఁ. బలే అందంగా ఉన్నావే!" అంటూ మా అమ్మాయిని ముద్దు పెట్టుకున్నారు సిద్ధాంతి గారు.

"ఛఛ" అని ఈసడించుకుంది మాఅమ్మాయి.

"నన్ను పెళ్ళి చేసుకుంటావుటే!" సరసాలాడారు సిద్ధాంతి గారు.

'ఊహు నీకు పళ్ళు లేవు' అని నవ్వింది మా అమ్మాయి. 'పెళ్ళిచేసుకుందికి పళ్ళే ఉండనక్కర్లేదే! చలోక్తి విసిరారు సిద్ధాంతి గారు. 'బాగున్నారే! నీ పిల్లలు!' అంటూ నా భార్యవైపు చూశారు ఆయన.

'వస్తానయ్యా! యింకా ఉంటావుగా!' సిద్ధాంతి గారు లేచారు.

'మంచిది మళ్ళీ కలుసుకుంటాం' అన్నాను.

సిద్ధాంతి గారు వెళ్ళిపోయారు.

నా భార్యాపిల్లలు, బట్టలు మార్చుకుని బయటికి నడిచారు.

'అరవై ఏళ్ళ ముసలివాలకం వచ్చినా మాటల్లో యౌవన మదంపోలేదు.' అన్నాడు రాజారావు సిద్ధాంతి గారి నుద్దేశిస్తూ!

"ఆయన తత్వమే అంతలే! చిన్నప్పుడు నా భార్యను కూడా యిలాగే అనేవాడుట 'నన్ను పెళ్ళి చేసుకుంటావా' అని"

"పెద్దలు కనుక, నీతి నియమాలు లేకుండా సరసంగా మాట్లాడవచ్చు. తప్పు లేదులే" వ్యంగ్యంగా నవ్వాడు రాజారావు.

మేమిద్దరం, సాయంత్రం షికారు బయలుదేరి మాపిన్నమ్మగారి యింటికి వెళ్ళాం. శేషమ్మమామ్మ, లలిత, పిన్నమ్మ, మాట్లాడుకుంటూ కూర్చున్నారు.

మమ్మల్ని చూసి, లలిత రెండు కుర్చీలు తెచ్చి వసారాలో వేసింది. కూర్చున్నాం. మా పిన్ని ఏవో సంసార గొడవలు చెబుతోంది. లలిత మౌనంగా నుంచుంది. రాజారావు లలితవైపు దృష్టి లగ్నం చేసేడు ఓరగా.

లోపలనుంచి ఖంగుమంటూ దగ్గు వినిపించింది. ఊపిరాడకుండా అరగంటసేపు గిలగిల బాధపడింది ఆవ్యక్తి దగ్గుతూ.

'ఎవరు?' అడిగాను.

'మాఅమ్మ' శేషమ్మ మామ్మ నీరసంగా పలికింది.

'ఆవిడ ఉబ్బసరోగం అలాగే వుందన్నమాట ఈ పదిసంవత్సరాలనుంచి!"

'అదిమాత్రం తగ్గేట్లా లేదు. ఎనభైఏళ్లు వచ్చిన యీవయస్సులో ఈ ప్రబలమైన దగ్గుతో ప్రతిరోజూ చావుబ్రతుకులమధ్య గడుస్తోంది ఆవిడకు. కాని చాకిరీచేసే మాలాంటి వాళ్ళకి నిత్యమూ చావుమాత్రమే కనిపిస్తోంది.' బాధతో కన్నీరు పెట్టుకుంది శేషమ్మమామ్మ.

'నిన్ను చూస్తే నిజంగా జాలివేస్తుంది మామ్మా!' అన్నాను.

'దానివల్ల ప్రయోజనమేముందినాయనా. నాజీవితంలో ప్రతీనిముషం బాధే! ఆయన పోయినరోజుల్లో అనుకునేదాన్ని ఒక పంతులమ్మ పని చూసుకుని బ్రతుకుతే బాగుంటుందేమో అని. మనవాళ్లు ఒప్పుకుంటేగా! గాడిదల్లా పని చేయించుకుందుకు యీ సైనుపంచ కప్పారు నామీద. అప్పుడే పంతులమ్మపని చూసుకుంటే నాకీ బెడద, బాధ, చాకిరీ, అన్నీ తప్పేవి.'

గతించిన జీవితంలో తొక్కిన తప్పుదారులకు శేషమ్మ మామ్మ పశ్చాత్తాపపడుతోంది. నా చిన్నతనంలో చిన్న చిన్న ఇంగ్లీషు మాటలకు అర్థాలు, కథలూ చెప్పేది మామ్మ. ఆమె చాలా తెలివైనదనీ అందరూ అంటూ ఉండేవారు. ఎంత తెలివి ఉంటేనేం! అది సరిగా వినియోగించుకోలేకపోతే జీవితగతులు యిలాగే మారిపోతా యనిపించింది.

'పోనీ, మీ అమ్మతో వెళ్ళి నీ కొడుకు దగ్గర ఉండకూడదమ్మా!' అన్నాను.

'ఈ ముసలి దగ్గుమనిషిని చూస్తే వాడికి చెప్పలేని రోత. పైగా ఈవిడ ఉన్న ఆస్తి కొడుక్కి అప్పచెప్పింది. కోడలు దగ్గరికి రానీయదు. కొడుకు లెక్క చెయ్యడు. అందుచేత కూతుర్ని కనుక, అందులో భర్త లేని కూతుర్ని కనుక, ఈమెను నే నేభరించవలసి వస్తోంది. కానీకూడా కొంగునుంచి దులపని ఈ ముసలిదానికి చాకిరీ చెయ్యవద్దు అని నా కొడుకు అంటాడు. ఎల్లాగ యీ ముసలి తల్లిని వదిలి వెళ్ళేది!' అంతబాధలో మానవత్వం కనబరుస్తున్న ఆ వ్యథిత వితంతువులో ఔదార్యం మూర్తీభవించింది.

'పాపం! దాని బ్రతుకంతా బాధే!' అంది పిన్నమ్మ. శేషమ్మ మామ్మ దుఃఖం ఆపుకోలేక ఏడ్చింది. 'చూడరా! నా బ్రతుకు యిలా వుందని తెలిసి కూడా, లలితను నాలాగే చేద్దామనుకుంటున్నారు. దానికి మళ్ళీ పెళి చేస్తే తప్పేముందిరా?" ఆమాటకు ఎవరూ సమాధాన మియ్యలేక మౌనం వహించారు.

మరో నిమిషముండి నేనూ రాజారావు బయటికి వచ్చేశాము. వీర్రాజు చుట్ట కాలుస్తూ వీధి అరుగుమీద కూర్చున్నాడు ప్రక్కయింట్లో. అతనికి నాకూ ఎక్కువ స్నేహం లేకపోయినా, బాగా ఎరుగుదును.

'ఒరేయి! ఎప్పుడొచ్చావురా! కులాసాగావున్నావా?' అన్నాడు వీర్రాజు.

సన్నగా, రివటలా మారిపోయిన వీర్రాజును మొదట గుర్తుపట్టడం కష్టమయింది.

★ మామ్మ నడిపిన విప్లవం ★

"సంసారి అయ్యాక చాలా మారిపోయాడే' అనుకున్నా.

ఇంట్లో గుమ్మంలోంచి అతని భార్య నాకేసి తొంగి చూస్తోంది. అయిదడుగుల వెడల్పు ఉన్న ఆ గుమ్మంలో ఆమెఆకారం నిండుగా కనిపించింది. వేళాకోళంగా నవ్వుకున్నాను వీర్రాజు ఎందుకు చిక్కిపోతున్నాడో అర్థంచేసుకుని.

'లోపలికి రారా!' అన్నాడు వీర్రాజు.

నేనూ రాజారావు లోపలి వసారాలోంచి మేడమీదికి వెడుతున్నాం.

ప్రక్కగదిలో సిద్ధాంతిగారు ఠీవిగా పీట మీద కూర్చుని మిఠాయి తింటున్నారు. వీర్రాజు తల్లి, రుద్రాక్షలు ధరించిన సనాతన వితంతువు. సిద్ధాంతి గారికి విసనకర్రతో విసురుతోంది. సిద్ధాంతిగారు బోసినవ్వుతో ఏదో చలోక్తులు విసురుతున్నారు.

'ఆ ముసలి సిద్ధాంతి యిక్కడ ప్రత్యక్షమయ్యాడేమిరా?' రాజారావు నసిగాడు నా చెవిలో.

ZY-35 TEL



Zam-Buk

జామ్-బక్

పుండు బాధిత పాదములను త్వరలో శమన పర్చును

అమూల్య సుగుణములన్నిటితో గూడిన జామ్-బక్, ప్రపంచంలో కల్లా అత్యుత్తమ చర్మ ఆయింట్‌మెంట్. జామ్-బక్ చర్మ రంధ్రములలోనికిపోయి, బాధిత పాద కండరములను శమన పర్చును మరియు వాపును నిరోధించును

జామ్-బక్ ఇతర చర్మ వ్యాధులన్నిటికిన్ని గాయములకు కూడ అద్భుత నివారిణి.

అన్ని మందుల షాపులందునూ దొరకును.

సోల్ ఏజెంట్లు: దాదా అండ్ కంపెనీ, 86, నైనప్ప నాయక్ వీధి, మద్రాసు-1

"అది ఆయనకు అలవాటే! మడి, ఆచారం, లేనిచోట సిద్ధాంతిగారు ఉండరు. వితంతువులు మడిగా ఉంటారు కాబట్టి అక్కడికే చేరుతారు ఆయన" వ్యంగ్యంగా అన్నా, వీర్రాజు వినకుండా.

రాజారావు అర్థం చేసుకున్నాడు.

వీర్రాజుతో కాస్సేపు మాట్లాడి, చిన్ననాటి విషయాలు జ్ఞప్తికి తెచ్చుకుని ఆనందించాను నేను.

'ఒరేయి! పెద్దవాడవు, గొప్పవాడవు అయిపోతున్నావు మరిచిపోకేం!' అన్నాడు వీర్రాజు వీడ్కోలిస్తూ.

'అది అసంభవం' అంటూ నడిచి వచ్చేశాను.

సాయంత్రం చల్లగాలి బాగా వీస్తోంది. గృహాంగణంలో గృహిణులు అలంకరించుకుని మల్లెపూలచెండుల వాసనలు జిమ్ముతూ వచ్చే వెళ్ళేజనం వైపు చూస్తూ ఆఫీసు నుంచి వచ్చే భర్తలకై ఎదురుచూస్తున్నారు. మా పెళ్ళివారి యింట్లో రాత్రి దంపతుల శోభనానికి అన్ని హంగులు చేస్తున్నారు.

'నువ్వు మాట్లాడవలసిన బంధువులు యింకా ఉన్నట్టున్నారు. మాట్లాడుతూ ఉండు. నేను అలా వెళ్ళి ఊరంతా చూసివస్తా' అన్నాడు రాజారావు నవ్వుతూ.

రాజారావు నవ్వులోనిఅంతరార్థం నాకర్థమయింది. ఒంటరిగా జీవిస్తున్న అతన్ని సాయంత్రమవగానే ఒంటరిగానే వదిలివేయవలసిన బాధ్యత గుర్తించాను. రాజారావు ఊళ్ళోకి వెళ్ళిపోయాడు.

శోభనంగది రాత్రి చాలా అందంగా అలంకరించారు. ముత్తైదువులు గుమిగూడారు. మధురమైన కంఠంతో ఇంటివారి కోడలు జయదేవుడి గీతాలు ఆలపించింది. సంగీతం నేర్చుకుంటున్న ఒక పాప జోలపాట పాడింది. గది అంతటా వెదజల్లబడిన మల్లెపూల పరిమళం అందరినీ మత్తులో ముంచి తేల్చుతోంది. గత స్మృతుల మాధుర్యము నెమరు వేసుకుంటున్నారు మూల ఒరుగుతున్న ముసలి పెద్దలు. ముత్తైదువుల మధ్యనుంచి నా భార్య నవ్వుతూ నా వైపు చూసింది. క్రొత్త దంపతులు తాంబూలాలు పాత దంపతులకు పంచిపెట్టారు. కన్నీరు తుడుచుకుంటూ ఒకమూల లలిత విచారంగా నుంచుని చూస్తోంది ఆ దృశ్యం.

సిద్ధాంతిగారు తాంబూలం అందుకుంటూ బోసి నవ్వుతో భుజాలు ఎగరేస్తూ ఏదో లీలగా హాయిగా ఆలోచిస్తూ బయటికి నడిచారు. నన్ను చూసి ఒక క్షణం ఆగి 'మీ స్నేహితుడేడోయ్!' ప్రశ్నించారు.

'ఊరు చూద్దామని బయటికి వెళ్ళాడు.'

'తిరిగి రాత్రి యింటికి వస్తాడా?'

'రానని మీతో చెప్పాడా తాతయ్యా?' ఎదురుప్రశ్న వేశాను.

'అదికాదులే, చాలా పొగరుబోతులా కనిపిస్తున్నాడు నీకూ వాడికీ స్నేహం ఎలా కుదిరిందో కాని'

"పైకి అలాకనిపించినా, అతను చాలా మంచివాడు తాతయ్యా!"

'అది నువ్వు చెప్పాలా! తెలుస్తూనే వుందిగా! ముప్ఫైఏళ్ళదాకా పెళ్ళిచేసుకోని మనిషిలో గృహస్థధర్మాలు, మర్యాదలు మచ్చుకైనా ఉంటాయని ఎవరనుకుంటారులే!'

"పెళ్ళికీ గుణానికీ సంబంధం లేదు తాతయ్యా! గుణంలేని గృహస్థులూ ఉన్నారు. గుణమున్న బ్రహ్మచారులూ ఉన్నారు. అతడు బ్రహ్మచారి అయినా గృహస్థుడికంటె అనేక నీతి నియమాల్లో చాలారెట్లు మంచివాడు."

"చాల్లేరా! వాడి వాలకం చూస్తుంటేనే తెలుస్తోంది ఎటువంటివాడో! ఏ కిరస్తానీవాళ్ళతోనో గడిపేరకం!"

"అది చాలాతప్పు అభిప్రాయం తాతయ్యా!"అన్నాను.

ఇంతలో నాభార్య ఎందుకో పిలిచింది. ఆ సంభాషణ ఆగిపోయింది; అంతటితో.

రాత్రి రెండుగంటలయింది. క్రొత్త దంపతుల గదిలోంచి గుసగుసలు వినిపిస్తున్నాయి. కిటికీ సందులోంచి వెలుగులు కనిపిస్తున్నాయి. నిద్రరాక, ఏమీతోచక సిగరెట్టు వెలిగించి డాబాపై పచార్లు చేస్తున్నాను.

రాత్రి రాజారావు ఇంటికి రాలేదు. ప్రొద్దున్నే పళ్ళుతోముకుంటూంటే ప్రత్యక్షమయ్యాడు అతను. మామూలుగా ప్రొద్దున్న కాఫీ ఫలహారాలు పూర్తయిపోయాయి.

"మావాళ్ళు పట్టుపడుతున్నారు ఉండమని. మరోవారం ఇక్కడ ఉండవలసి వస్తోందోయి" అన్నాను, రాజారావుతో.

'సరే మంచిదే! నేనుకూడ సెలవు పొడిగిస్తాను. ఈలోగా చుట్టుప్రక్కల ఉన్న చారిత్రక స్థలాలు చూసివస్తా' అన్నాడు రాజారావు.

ఆ వారం రోజుల్లో రాజారావు చుట్టుప్రక్కల గుళ్ళు, గోపురాలు అనేకం చూస్తూ రాత్రి యింటికి వచ్చేసేవాడు. తర్వాత మేమేవో కబుర్లు చెప్పుకుని పడుకునేవాళ్ళం.

"క్రొత్త దంపతులు ఎలావున్నారోయి" అడిగాను ఒకరోజు.

"ఈడూ జోడూ బాగానేవుంది. కాని ఇది పెద్దలు చేసిన పెళ్ళా? వాళ్లు చేసుకున్నదా?" అడిగాను రాజారావు.

"పెద్దలే నిశ్చయించారు. దంపతులు దగ్గరి బంధువులైనా, చిన్నప్పటి నుంచీ ఒకరి నొకరు ఎరిగున్నా, ఎప్పుడూ మాట్లాడుకోలేదు; కాదు మాట్లాడుకోనివ్వలేదు పెద్దలు."

"తెలివి తేటల్లో తమను మించిపోగలరేమో అని పెద్దల భయం కాబోలు — లేకపోతే ఇంత అనవసరమైన వేలరూపాయలు ఖర్చు లేకుండా ఒంటరిగా ఎక్కడైనా పెళ్లి చేసేసుకుంటారేమో అని భయం కలిగి ఉండవచ్చు!" వ్యంగ్యంగా నవ్వాడు రాజారావు.

"అంతే" అన్నా.

"తమ జీవితాల బూజులు దులుపుకోలేని పెద్దలు ఇంకొకరి జీవితాలు దిద్దబూనుకోవడం గర్హించదగిన విషయం" అన్నాడు రాజారావు తీవ్రంగా.

* * *

'గతం గురించి విచారిస్తే ప్రయోజనం లేదు, ప్రస్తుతం ఆలోచించాలి. నేను రేపు వెళ్లిపోతున్నా' అన్నాడు రాజారావు ఏదో ఆలోచిస్తూ, సిగరెట్టు పీలుస్తూ!

పరధ్యాన్నంగా అన్నాను "అలాగేలే!" అని

మర్నాడు రాజారావు వెళ్ళిపోయాడు. అతను వెళ్లిపోవడంవల్ల కలిగిన విరామం నా ఆనందానికి అవకాశమిచ్చిందని సంతోషించాను.

నా సెలవు మరో రెండురోజులు పొడిగించాను.

మర్నాడు మధ్యాహ్నం మా పిన్నమ్మ వచ్చింది నా దగ్గరికి హఠాత్తుగా!

'ఒరే! లలిత కనిపించటంలేదురా నిన్న రాత్రినుంచి!' అంది పిన్నమ్మ! ఆమె ఆత్రుత నాకు మొదట అర్థం కాలేదు.

సిద్ధాంతిగారు యీ సంగతివిని తోకత్రొక్కిన త్రాచులా మా యింట్లో వాలారు.

'నేను అంటూనే వున్నాను. ఏమైపోతుంది? ఆ రాజారావు లేవతీసుకు పోయాడేమో! అప్రతిష్ఠ తెచ్చే పీనుగు!" పళ్లు కొరుకుడానే ఇకిళ్లతో పటపట కొరికారు సిద్ధాంతిగారు.

నానోట మాటలేదు.

మరోరోజు గాలించాం, లలితకోసం. ఎక్కడా కనిపించలేదు. రాజారావు వెళ్లిపోయిన రెండురోజులకు లలిత కనిపించలేదు. అతను ఎప్పుడూ ఆమెతో మాట్లాడినట్లు కూడా లేదు. రాజారావు యీపని చేశాడని అనుకోడానికి నాకు ఆస్కారం లేకపోయింది.

సిద్ధాంతిగారు రుద్రుడులా, కాలయముడిలా యింట్లో నృత్యము చేస్తున్నారు. నామీద చెప్పలేనన్ని కారాలు మిరియాలు నూరుతున్నారు.

నేనేమీ అనలేకపోయాను సిద్ధాంతిగారిని.

మూలగా మౌనంగా కూర్చున్న శేషమ్మ మామ్మలో ఏమిటో ఉద్రేకం తాండవించింది.

'వాడిని ఎందుకు అందరూ తిడతారు? వాడు చాల మంచిపని చేశాడు. ఆ రాజారావే యీ పెళ్ళికి రాకపోతే లలితకు ఈ కుళ్లు సంఘం చెరసాల తప్పేదికాదు. లలిత అతనితో లేచిపోతే అది చాల మంచిపనే! అదృష్టముంటే పెళ్ళి జరిగి హాయిగా బ్రతుకుతుంది. లేకపోతే! ఇప్పుడు ఆమె చేసిన సాహసం, ఆమెజీవితాన్ని క్రొత్తపంథాలో నడిపించే శక్తియిచ్చి, బాగుచేస్తుంది. నాలా మగ్గి యీ సంఘంలో చచ్చేకంటే పక్షిలా హాయిగా బ్రతికడం మేలు. అది నేర్చుకుంది లలిత". ఒక్కొక్క మాట పిడుగులు రాలినట్లు వచ్చింది శేషమ్మ మామ్మ నోటినుంచి. తనమీద బావుటా ఎత్తి విప్లవం లేకత్తిస్తోందా అని సిద్ధాంతిగారు విస్తుపోయారు ఆ ముసలి వితంతువును చూసి.

'నువ్వేం మాట్లాడుతున్నావో తెలుసా! శేషమ్మా!' అరిచాడు సిద్ధాంతిగారు; ఆమె మీద తనకున్న వ్యక్తిగత ప్రభావాన్నంతా కూడగట్టుకుని.

"తెలుసు. నీకూ ఆ పిల్లకీ ఏం సంబంధం! దూరపు చుట్టమైనంత మాత్రాన, మా కుటుంబాలను యిష్టమొచ్చినట్లు తూలనాడడానికి నీకు హక్కు ఏముంది?" అందరి హృదయాలలోనూ అణిగి ఉన్న ఆ ఎదురుప్రశ్న శేషమ్మమామ్మ సిద్ధాంతిగారిపై విసిరింది, మర్యాద, మన్నన మరిచిపోయి.

సిద్ధాంతిగారి ముడుతలముఖం జేగురు ముద్దలా కనిపించింది. కండువా భుజంమీద వేసుకుని లేచాడు తనహయాం అంతరించే రోజులు వచ్చేయని తెలుసుకుని.

పోస్టుమేన్! బయటనుంచి పిలుపు!

ఉత్తరం విప్పిచూశాను. పసుపురాసిన తెల్లకాగితంమీద నల్ల అక్షరాలు కనిపించాయి. ఆత్రుతతో చదివాను. నవ్వుకున్నా. నా నవ్వులోని ఆనందం ఎవరికీ చెప్పడానికి వీలులేకపోయింది.

'సాయంత్రం అన్నవరం కొండకు వెళ్ళాలి తయారవు.' నా భార్యను ఆజ్ఞాపించాను తక్షణం.

"ఎందుకురా?" అన్నారంతా

"నాయిష్టం" అన్నా.

నా భార్య తెల్లబోయింది. దేవుణ్ణి చూడ్డానికి కాబోలు అనుకుంది.

అన్నవరం కొండమీద చెట్లనీడలో మమ్మలిని ఆహ్వానించడానికి ఎదురుగా నిలుచున్న, రాజారావు లలితను చూడగానే నా భార్య ఆశ్చర్యపోయింది.

"క్రొత్త దంపతులను ఆశీర్వదించవయ్యా" అంటూ అరిచాడు రాజారావు దూరాన్నుంచి నవ్వుతూ.

నా భార్య అది విని ఏదో అర్థమయినట్లు నవ్వింది.

'చూస్తారేం! గబగబ ఎక్కండి కొండ! ఓపిక పోగొట్టుకుని పాత దంపతులనిపించుకున్నారు!" అంది నా భార్య వేళాకోళంగా.

కొండ ఎక్కగానే రాజారావు నన్ను కౌగలించుకున్నాడు.

'ఎలావున్నాయి పరిస్థితులు?' నవ్వాడు రాజారావు.

'బాగున్నాయి' అన్నా.

'ఇక్కడికి తీసుకువచ్చి, నాకీ అప్సరసను చూపించినందుకు నీకు నా కృతజ్ఞతలు!'

నవ్వాను నేను.

'మీ శేషమ్మ మామ్మ దేవతోయి!' మా సమాగమానికి ఆమే పూజారి!"

శేషమ్మ మామ్మ సిద్ధాంతిగారిపై చూపిన క్రోధంలోని అంతరార్థం నాకు ఇప్పుడు అవగతమయింది.

కొండమీది దేవాలయం గంభీరంగా పవిత్ర మానవ ఆశయాల ప్రతిబింబంగా నిలుచుంది. కొండమీద రివ్వుమని వీచే చల్లగాలిలో హాయిగా స్వేచ్ఛగా ఆలయ ప్రాంగణంలో అడుగిడుతూ దైవానికి ప్రణమిల్లాం మేమంతా. కాని, తన పరిస్థితులకు బలియై, యీ పరిస్థితులు కల్పించిన శేషమ్మ మామ్మ మాత్రమే ఆ దేవాలయంలో ప్రతీచోటా నా కంటికి కనిపించింది. ★

స్థాపితము : 1920 సం॥రం.
సమస్త చర్మవ్యాధులకు, తెలుపు మచ్చలు వగైరా లకు చికిత్సా నిపుణులు.
కేటలాగు, సలహా ఉచితము.
రెడ్డి & కో, (రిజిష్టర్డు)
గోపాలపురం తూర్పు గోదావరి జిల్లా (వయా) తణుకు.

ప్రతిష్ఠమైన నంజనగూడు పండ్లపొడి వారి
అగత్యమైన కుటుంబ ఔషధములు
కాస్మస్ — కస్తూరి మాత్రలు...సీసా 0-6-0
కర్జన్ — గోరోజన మాత్రలు... 0-8-0
బాలక్స్ — విరేచనమగుటకు మాత్రలు... 0-6-0
మా మందుల పూర్తి జాబితాకు వ్రాయుడు
యునైటెడ్ కన్సర్న్, బందరు వీధి, మద్రాసు-1. విజయవాడ.